# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో గంజాయి చాక్లెట్లు



హైదరాబాద్ పెన్ పవర్:సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ లో గంజాయి చాక్లెట్లు కలకలం రేపాయి. మంగళవారం ( అక్టోబర్ 14 ) సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ లో గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. STFD టీం, సీఐ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో 1.6 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. రైల్వేస్టేషన్ లోని 10వ ప్లాట్ ఫామ్ పై అనుమానాస్పద సంచిలో గంజాయి చాక్లెట్లను గుర్తించారు పోలీసులు. తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి అక్కడి నుంచి

-2 లో


# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

బుధవారం | 15 అక్టోబర్ 2025 | పేజీలు 8




# విసిగి వేసారి..!

## తహశీల్దార్ ఆఫీసు ఎదుటే.. గిరిజన రైతు ఆత్మహత్యాయత్నం..

- రెండేళ్లుగా పాస్ బుక్ ఇవ్వకుండా తహశీల్దార్ వేధింపులు..!
- రూ.6 లక్షలు లంచం డిమాండ్ చేశాడని బాధితుడి ఆరోపణలు..
- బడా నిర్మాణ సంస్థకు భూమి అమ్మాలని తహశీల్దార్ ఒత్తిడి: బాధితుడు..

- దుండిగల్ తహశీల్దార్ కార్యాలయం ముందు ఉద్రిక్తత..
- విసిగి వేసారి వంటిపై పెట్రోల్ పోసుకున్న లంబాడా యువకుడు..
- నిప్పంటించుకోకుండా రైతుని అడ్డుకున్న దుండిగల్ పోలీసులు..
- పోలీసుల మధ్యవర్తిత్వంతో దిగి వచ్చిన తహశీల్దార్ మతీన్..
- త్వరలో రైతుకు పాస్ బుక్కులు ఇస్తామని హామీ..
- తహశీల్దార్ ప్రభుత్వ భూములు కట్టబెట్టడం లో ప్రజ్ఞాశాలిగా పలు ఆరోపణలు..

తినసేర్చిన కోడి ఇళ్ళు పైకెక్కి కూసిందట.. అలా ఉంది తహశీల్దార్ మతీన్ వ్యవహారం. దుండిగల్ మండలంలో తహశీల్దార్ మతీన్ ప్రభుత్వ భూములు అంటూ నోటీసులు ఇవ్వడం..! కబ్జాదారులు, అక్రమ నిర్మాణాల నుండి తాంబూలం పుచ్చుకోవడం కొత్తేమి కాదు..! ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్ళినా..! పలుకుబడితో బదిలీని కూడా రద్దుచేసుకునే సత్తా, సారుకు ఉందని, ఇక్కడే విధుల్లో కొనసాగడానికి, తీవ్ర కృషి చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.. తహశీల్దార్ మతీన్ నోటీసుల డ్రామా వ్యవహారం మచ్చుకు కొన్ని "పెన్ పవర్" దినపత్రిక పాఠకుల కోసం ఈరోజు.. బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో 400 గజాల్లో సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు 2024 మే 7న నోటీసులు జారీచేసిన తహశీల్దార్..ఏ కారణం లేకుండానే ఏడాదిన్నర గడిచినా చర్యల్లేవు.. ఆ తర్వాత ఈ తహశీల్దార్ మరో ఘనకార్యం కూడా చేశారు.. 227 ప్రభుత భూమిలో నోటీసులు జారీ చేసిన చోటనే.. స్థానిక ఎమ్మెల్యే కబ్జాదారులకు, ప్రభుత్వ నిధులు రూ.60 లక్షలు (ఎస్‌డిఎఫ్) నిధులతో సీసీరోడ్డు మంజూరు చేయిస్తే..! తహశీల్దార్ మతీన్ హైకోర్టును ధిక్కరించి, బాధ్యతా రహితంగా ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణానికి సహకరించారు..



బాధితుడు సిద్ధూ నాయక్‌ను అడిగి తెలుసుకుంటున్న దుండిగల్ పోలీసులు..



మీడియాతో మాట్లాడుతున్న.. బాధితుడు గిరిజన యువకుడు, సిద్ధూ నాయక్..



దుండిగల్ తహశీల్దార్ మతీన్..

-2లో

# ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలి..

## జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..



- ప్రజా ప్రభుత్వంలో ప్రతిష్టాత్మక విద్యారంగం: డిప్యూటీ సీఎం..
- విద్యార్థులను ఏ కారణం చేత బయటకు పంపరాదని డిప్యూటీ సీఎం హెచ్చరించారు..
- ఈ విషయాన్ని కలెక్టర్‌ల, డీఈవోలు సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశం..

-3 లో

## మాగంటి సునీతకు బీ ఫామ్, రూ.40 లక్షల

# చెక్కును అందజేసిన కేసీఆర్

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న సునీత
- ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ. 40 లక్షల చెక్కు అందజేత
- కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న నవీన్ యాదవ్

హైదరాబాద్ పెన్ పవర్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీతకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. ఎన్నికల వ్యయం కోసం పార్టీ తరపున రూ. 40 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాగంటి సునీతతో పాటు ఆమె కుమార్తె, కుమారుడు, మాజీ మంత్రి,



-2 లో

# విసిగి వేసారి..!

**బౌరంపేట్ సర్వే నెం.166/1, 166/3 లావణ్య పట్టా భూమి క్రయ విక్రయాలు, చిన్న షెడ్డు నిర్మాణ వ్యవహారంలో..! 2025 ఫిబ్రవరి 20న రెండు నోటీసులు ఇచ్చిన దుండిగల్ తహశీల్దార్ మతీన్..! అదే స్థలాన్ని రెండు బడా నిర్మాణ సంస్థలకు కట్టబెట్టి సీసీరోడ్డు నిర్మాణం చేపట్టడంలో, సారు కీలకంగా సహకరించారు.. మరికొన్ని ప్రభుత్వ భూముల వ్యవహారంలోనూ, ఎన్‌వోసిలు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాంటి ట్రాక్ రికార్డు ఉన్న తహశీల్దార్.. ఓ గిరిజనుడి నుండి రూ.6 లక్షలు డిమాండ్ చేసి, లంబాడ యువకుని ఆత్మహత్యాయత్నానికి కారకుడు అయ్యాడని బాధితుని ఆరోపణలతో బట్టబయలు అయింది.. తన భూమిని "బడా నిర్మాణ సంస్థకు కట్టబెట్టే ప్రయత్నంపై తనకు న్యాయం కావాలంటూ బాధితుడు సిద్దూ నాయక్ ఆవేదనతో..! దుండిగల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ఆత్మహత్యాయత్నం స్థానికులకు ఆగ్రహం తెప్పించింది..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 14:**



తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించిన బాధిత కుటుంబం..




ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సిద్దూ నాయక్‌కి నచ్చజెప్పుతున్న పోలీసులు..

దుండిగల్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఓ యువకుడు ఆత్మహత్యా యత్నం స్థానికంగా కలకలం రేపింది.. తమ తాతలు తండ్రుల నుండి అనుభవిస్తున్న భూమి విషయంలో అన్యాయం జరిగిందంటూ యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే ప్రయత్నం చేశాడు. అప్రమత్తమైన దుండిగల్ పోలీసులు అడ్డుకొని ప్రాణాపాయం నుంచి కాపాడారు.. ఘటన వివరాల్లోకి వెళ్ళితే..! దుండిగల్-1 తాండాకు చెందిన బానోతు సిద్దూ నాయక్ (27) తన భూమిని మండల తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్ ఓ బడా నిర్మాణ సంస్థకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నాడని పత్రికా ముఖంగా ఆరోపించాడు. తనకు న్యాయం చేయాలని, పాస్‌బుక్‌లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకునే ప్రయత్నం చేశాడు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని ఆత్మహత్యా యత్నాన్ని అడ్డుకున్నారు..

**ఏదిఏమైతేనేమి పోలీసుల జోక్యంతో ఓ నిండు ప్రాణం కాపాడారు, బాధితునికి పరిష్కార మార్గం కూడా లభించిందని, పోలీసులు తహశీల్దార్ మతీన్‌తో ప్రాస్తావించి సమస్యను పరిష్కరించారు.. సిద్దూ నాయక్‌ను ఆందోళన నుండి విరమింపజేయడంలో పోలీసులు కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది.. అదేవిధంగా పోలీసులు తహసీల్దార్‌తో చర్చలు సఫలీకృతం అయ్యాయి.. దుండిగల్ ఎమ్మార్వో బాధితులకు త్వరలో పాస్‌బుక్‌లు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.. దీంతో రెండేళ్లుగా పరిష్కారం కాని సమస్యకు పరిష్కార మార్గం దొరికిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు..**

## బాధితుడు సిద్దూ నాయక్ ఆరోపణలు..

**గాగిల్లాపూర్ గ్రామ శివారు సర్వే నెంబర్ 148/ఇ - 5 గుంటలు, సర్వే నెం. 150/ఇ - 2 గుంటలు. 1950 నుండి కుటుంబ వారసుల పేర్లలో ఉన్నాయని తెలిపారు.. 2006లో ఆర్ఓఆర్ ప్రొసీడింగ్ నెంబర్ 2037/06 ప్రకారం తమ పేర్లకు బదిలీ అయ్యిందని బాధితులు పేర్కొన్నారు.. పట్టా నెంబర్‌లు 614, 615 ద్వారా పాస్‌బుక్‌లు సిద్ధం అయినప్పటికీ, అధికారులు వాటిని ఇవ్వకుండా ఆటలు ఆడుతున్నారని ఆరోపించారు.. 7 గుంటల స్థలానికి పాస్‌బుక్‌ల కోసం తహశీల్దార్ మతీన్ రూ.6 లక్షలు లంచం అడిగారని, ఇవ్వకపోవడంతో, ఇలా ఇబ్బందులు పెడుతున్నాడని బాధితుడు సిద్దూ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.. గతంలో హైకోర్టు ఆదేశాల మేరకు కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ 2023-96, 2023-97 ప్రకారం భూదాన్ ల్యాండ్ కాదని తేలిందని సిద్దూ నాయక్ మీడియాతో తెలిపారు..**

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో గంజాయి చాక్లెట్లు

- మొదటి పేజి తరువాయి

పారిపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు.. ప్లాట్ ఫామ్ పై ఉన్న సంచిని తెరిచి చూడగా గంజాయి చాక్లెట్లు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది. అయితే.. గంజాయి తరలిస్తున్న కారులో మంటలు రావడంతో కారును అక్కడే వదిలేసి వెళ్లిపోయారు నిందితులు. మంగళవారం ( అక్టోబర్ 14 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి...భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలో అయ్యప్ప స్వామి గుడి దగ్గర జరిగింది ఈ ఘటన. గంజాయి తరలిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నడిరోడ్డుపై కారులో మంటలు చెలరేగడంతో స్థానికులు గుమిగూడారు. దీంతో భయపడ్డ నిందితులు కారు అక్కడే వదిలేసి వెళ్లిపోయారు.

## మాగంటి సునీతకు బీ ఫామ్, రూ.40 లక్షల చెక్కును అందజేసిన కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తున్నారు. బీజేపీ తమ పార్టీ తమ అభ్యర్థిని ఇంకా ప్రకటించాల్సి ఉంది. జూబ్లీహిల్స్‌లో నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ప్రస్తుత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

## స్వచ్ఛందంగా లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల

హైదరాబాద్ పెన్ పవర్:

ఆపరేషన్ కగార్ పేరుతో చేపట్టిన తర్వాత నుంచి మావోయిస్టుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది. భద్రతా బలగాలు, మావోల మధ్య జరిగే ఎదురుకాల్పుల్లో కొందరు మావోలు మృతి చెందుతుంటే.. మరికొందరు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. తాజాగా మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు పోలీసులకు లొంగిపోయారు. 60 మందితో కలిసి మల్లోజుల గడ్చిరోలి పోలీస్‌ల ఎదుట లొంగిపోయినట్లు ఛత్తీస్గడ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ వెల్లడించారు. ఈ సందర్భంగా విజయ్ శర్మ మాట్లాడుతూ.. "మావోయిస్టు నేతలు జనజీవన స్రవంతిలో కలవడాన్ని హర్షిస్తున్నాం. నక్సలిజం అంతం కావాలని బస్తర్ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు" అని అన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ఉపాధి కల్పిస్తామని విజయ్ శర్మ హామీ ఇచ్చారు. 1970లో మల్లోజుల అలియాస్ సోను అలియాస్ భూపతి మావోయిస్టు పార్టీలో చేరారు. మావోయిస్టు అగ్రనేత కోటేశ్వర రావు అలియాస్ కిషన్‌జీకి ఆయన సోదరుడు.




# ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలి

## జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..

- ప్రజా ప్రభుత్వంలో ప్రతిష్టాత్మక విధ్యారంగం: డిప్యూటీ సీఎం..
- విద్యార్థులను ఏ కారణం చేత బయటకు పంపరాదని డిప్యూటీ సీఎం హెచ్చరించారు..
- ఈ విషయాన్ని కలెక్టర్‌ల, డీఈవోలు సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 14:** ప్రజా ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రతి విద్యార్థి స్కూల్లో కొనసాగడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి.. జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న "బెస్ట్ అవైలబుల్ స్కీం" (బిఎఎస్) ప్రగతిని సమీక్షించారు.. విద్యార్థులను బయటకు పంపరాదని డిప్యూటీ సీఎం హెచ్చరించారు.. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పాఠశాలలు, జిల్లా యంత్రాంగం మధ్య కుదిరిన ఒప్పందాల ప్రకారం విద్యార్థులను పాఠశాలల నుండి బయటకు పంపడం తప్పు అని డిప్యూటీ సీఎం భట్టి హెచ్చరించారు. "ఏవైనా సమస్యలు ఉంటే పాఠశాల యాజమాన్యాలు జిల్లా అధికారులను సంప్రదించాలి.. విద్యార్థులను బాధ పెట్టకూడదని ఆయన స్పష్టం చేశారు. పలు అంశాలను ప్రస్తావించిన డిప్యూటీ సీఎం భట్టి కలెక్టర్‌ల, డీఈవోలు సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు.. బెస్ట్ అవైలబుల్ స్కీంలో ఎంపికైన ప్రతి విద్యార్థి స్కూల్లో కొనసాగడాన్ని, నిర్ధారించాలని జిల్లా కలెక్టర్‌ల, డీఈవోలను ఆదేశించారు. విద్యా హక్కు చట్టం, బెస్ట్ అవైలబుల్ స్కీం నిబంధనలు, పాఠశాల యాజమాన్యాల ఒప్పందాలు గురించి వారికి స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు.. పాఠశాలల వారీగా బకాయిల వివరాలు వెంటనే సమర్పించాలని, వాటిలో కొంత మొత్తాన్ని ప్రభుత్వం తక్షణమే విడుదల చేస్తుందని తెలిపారు..



వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి..

## పాఠశాలల స్థితిగతులపై నివేదిక సమర్పించాలి.. "

పాఠశాలల పరిస్థితులపై పూర్తి నివేదికలు సమర్పించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య, వసతి, మౌలిక సదుపాయాలు, వాతావరణ పరిస్థితులపై డీఈవోలు ప్రత్యక్షంగా సందర్శించి నివేదిక ఇవ్వాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అదేవిధంగా, గత ఏడు సంవత్సరాలుగా ఈ పథకంలో చదివిన విద్యార్థుల ప్రస్తుత స్థితి, ఉన్నత విద్యలో ఉన్నారా లేదా అనే వివరాలు సేకరించాలని సూచించారు..

## పాఠశాలలు మూసివేసే పరిస్థితి రాకూడదు..

బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు ఆలస్యమవడంతో కొన్నిచోట్ల పాఠశాలలు మూతపెట్టినట్లు సమాచారం అందిందని అధికారులు పేర్కొన్నారు.. ఈ విషయంపై స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, "కేవలం స్కీం నిధులపై ఆధారపడితే ఆ పాఠశాలలు ఎలా కొనసాగుతాయని ప్రశ్నించారు.. ఆయన కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు.. విద్యా, వైద్య రంగాలపై జిల్లాల కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పెండింగ్ బిల్లులు ఉంటే ఆర్థిక శాఖ దృష్టికి తీసుకురావాలని డిప్యూటీ సీఎం సూచించారు.. సమావేశంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, "జిల్లా అధికారులు సంబంధిత పాఠశాలలని స్వయంగా సందర్శించి పర్యవేక్షించి, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడాలని సూచించారు.. ఈ వీడియో సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా, సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ బుద్ధ ప్రకాశ్, కమిషనర్ క్షితిజ్ తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా నుండి కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ అధికారులు వినోద్ కుమార్, పద్మజా, కాంతమ్మ, డీఈఓ విజయకుమారి సమావేశంలో పాల్గొన్నారు.



# పాపను ఎత్తుకొని డ్యాన్స్, సెలూన్ షాప్‌లో కటింగ్ చేసి మల్లారెడ్డి ప్రచారం

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మల్లారెడ్డి వినూత్న ప్రచారం**

**చాయ్ దుకాణంలో టీ అందించిన మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**ఓటర్లకు గ్యారంటీ కార్డును అందించిన మల్లారెడ్డి**



**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రచారం ఊపందుకుంది. నిన్నటి నుంచి నామినేషన్ ప్రక్రియ షురూ అయింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ఇదివరకే ప్రకటించాయి. బీజేపీ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తరపున ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ప్రచారం చేస్తున్నారు.మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నియోజక వర్గంలో వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ఒక చాయ్ దుకాణం లో వారు టీ అందించి ఓటర్లను ఆకర్షించారు. మల్లారెడ్డి ప్రచారం సందర్భంగా సందడి చేశారు. ఒక సెలూన్‌లో హెయిర్ కట్ చేస్తూ ఓటు అభ్యర్థించారు. మరో చోట పాపను ఎత్తు కుని డ్యాన్స్ చేశారు.కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన బాకీ కార్డును కూడా మల్లారెడ్డి ఓటర్లకు అందించారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ బాకీ కార్డును విడుదల చేసింది. "కారు గుర్తుకే మన ఓటు, కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, మాగంటి సునీత నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదా లు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారం సాగించారు.

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ.. 60 మందితో పార్టీ అగ్రనేత మల్లోజుల సరెండర్..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ కగార్?తో అతలాకుతలమైన మావోయిస్ట్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను అలియాస్ అభయ్ సరెండర్ అయ్యారు. దాదాపు 60 మందితో కలిసి మహారాష్ట్రలోని గడ్చిరొలి పోలీసుల ముందు మల్లోజుల లొంగిపోయారు. మావోయిస్టు పార్టీలో అగ్రనేతగా ఉన్న మల్లోజుల వేణుగోపాల్ రావు ఇటీవల పార్టీ ప్రస్తుత విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ లేఖ రాసిన విషయం తెలిసిందే.

ఆయుధాలు వీడాలని ఆయన పిలుపునిచ్చారు. మల్లోజుల లేఖ మావోయిస్టు పార్టీలో తీవ్ర కలకలం రేపింది. ఆయన లేఖను పార్టీలోని మరో వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. ఆయుధాలు వీడి పోరాటాన్ని విరమించాలనేది మల్లోజుల వ్యక్తిగత అభిప్రాయమని కౌంటర్ ఇచ్చింది. ఆపరేషన్ కగార్?లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు చనిపోవడంతో పార్టీ నెక్ట్స్ సుప్రీం కమాండర్ రేసులో మల్లోజుల వేణుగోపాల్ ముందు వరుసలో ఉన్నారు.కానీ తెలంగాణకు చెందిన తిప్పిరి తిరుపతి నంబాల తర్వాత మావోయిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలో మల్లోజుల అస్త్రసన్యాసం తీసుకుని పోలీసులు ఎదుట లొంగిపోవడం మావోయిస్టు పార్టీలో ప్రకంపనలు రేపుతోంది. కాగా, మల్లోజుల వేణుగోపాల్ రావు సోదరుడు మల్లోజుల కోటేశ్వర్ రావు కూడా మావోయిస్టే.

మల్లోజుల కోటేశ్వర్ రావు అలియాస్ కిషన్ జీ కూడా మావోయిస్టు పార్టీ అగ్రనేతనే. బెంగాల్ ఎన్ కౌంటర్లో కిషన్ జీ చనిపోయారు. కిషన్ జీ భార్య మైనక్క కూడా మావోయిస్టే. ఆమె కూడా ఇటీవలే తెలంగాణ పోలీసులు ముందు లొంగిపోయారు. ఓ వైపు ఆపరేషన్ కగార్?తో దిక్కుతోచని స్థితిలో ఉన్న మావోయిస్టు పార్టీకి.. పార్టీ అగ్రనేతలు కొందరు ఎన్ కౌంటర్లో చనిపోవడం, ఇంకొందరు పోలీసులు ముందు లొంగిపోవడంతో పార్టీ చరిత్రలో ఇప్పటి వరకు చూడని సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది.

# దొంగ ఓట్లతో గెలిచిందే బీఆర్ఎస్ .. కేటీఆర్‌ను చూస్తుంటే దొంగే దొంగ అన్నట్లుంది: మంత్రి సీతక్క




**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్?లో కాంగ్రెస్ దొంగ ఓట్లతో గెలిచేందుకు ప్రయత్నిస్తుందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్? వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. దొంగ ఓట్లతో గెలిచిందే బీఆర్ఎస్ పార్టీ అని.. అలాంటిది కేటీఆర్ దొంగ ఓట్ల గురించి మాట్లాడుతుంటే.. దొంగే దొంగ అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ ఓట్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో అబద్ధాలు ప్రచారం చేసి బతుకుతుందని.. అవతలి వాళ్ల మంచిని కూడా చెడుగా చూపిస్తుందని ఫైర్ అయ్యారు. మంగళవారం (అక్టోబర్ 14) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగల్ రావు నగర్ డివిజన్?లో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు వివేక్ వెంకట స్వామి, సీతక్క, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, అభ్యర్థి నవీన్ యాదవ్, పలు కార్పొరేషన్ల చైర్మన్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. బూత్ మీటింగ్?కు వచ్చిన ప్రతి ఒక్కరు ఓటర్ లిస్ట్ చేతిలో పట్టుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయించాలని సూచించారు. ఓటర్లకు ఏమైనా భిన్నాభిప్రాయలు ఉన్న తెలుసుకుని కన్విన్స్ చేయాలని చెప్పారు. నవీన్ యాదవ్ మన ఇంట్లో తమ్ముని లెక్క ఉంటడని.. ఏ పనైనా చేస్తాడన్నారు. గత పదేళ్లలో స్లమ్స్, ఊర్లలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే జూబ్లీహిల్స్?లో అభివృద్ధి జరుగుతున్నదన్నారు. బీసీలను, పేదలను మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ అని.. సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు.

# శీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం బ్రహ్మంగారిమఠం

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళ వారం,శుక్రవారం, ఆదివారం రోజున శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. మంగళవారం ఉభయ దాతలైనా బి.మఠం మండలం తొట్లపల్లి వాస్తవ్యులు అంకాలరెడ్డి వెంకట సుబ్బారెడ్డి వారి ధర్మపత్ని వెంకటలక్షుమ్మ మరియు భక్తుల మధ్య,రథోత్సవంను నిర్వహించాము,దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకే మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తూన్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో కేశవ పూజారి, పూజారి మిథున్,సిబ్బంది గురు ప్రసాద్, చిన్న సుబ్బారాయుడు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

## వేదిక మీద ఏడవమని మాగంటి సునీతకు చెప్పారు.. అది ఆర్టిఫిషియల్ ఏడుపు: పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. నిన్న రహమత్ నగర్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో వేదికపై మాట్లాడిన బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తన భర్తను గుర్తు చేసుకొని ఉద్వేగానికి లోనయ్యారు. ఆమె కంటతడి పెట్టారు. ఆమె వేదికపై కన్నీరు కార్చడంపై కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

మాగంటి సునీతను ఏడవమని ఆ పార్టీ అగ్ర నాయకులే చెప్పి ఉంటారని మంత్రి పొన్నం ప్రభాకర్ అనుమానం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన బూత్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ ఒత్తిడి మేరకు మాగంటి సునీత వేదికపై ఏడ్చారని, ఇది తనకు చాలా ఆశ్చర్యం వేసిందని అన్నారు. అందరి ముందు మైక్ పట్టుకుని ఏడవమని చెప్పే రాజకీయం చాలా దుర్మార్గమైనదని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక ఆడకూతురు కన్నీళ్లను కూడా బీఆర్ఎస్ వదిలిపెట్టేలా లేదని ఆయన అన్నారు. అలాంటి మార్గంలో అధికారంలోకి రావాలని, ఈ రాష్ట్రాన్ని గతంలో వలె దోచుకోవాలని చూస్తున్నారని విమర్శించారు.అంతకుముందు, పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ, మాగంటి సునీత ఏడిచే విధానం చూస్తుంటే, పార్టీ నాయకుల సూచనతోనే కృత్రిమ ఏడుపుగా కనిపిస్తోందని అన్నారు. ఆమె పట్ల తమకు సానుభూతి ఉన్నప్పటికీ, రాజకీయాలు వేరు అన్నారు. వేదికలపై, రాజకీయ ప్రసంగాల మధ్య సానుభూతి ఓట్ల కోసం కన్నీళ్లు పెట్టాలనుకోవడం సరికాదని అన్నారు. ఈ డ్రామా అంతా సినిమాల్లో చూసినట్లుగా ఉందని ఆయన అన్నారు.

## ఏటా మధుకర్ ఆత్మహత్య విషాద ఘటన

**హైదరాబాద్ పెన్ పవర్:**మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామానికి చెందిన వేమనపల్లి మండల బిజెపి అధ్యక్షుడు ఏటా మధుకర్ ఆత్మహత్యకు గురైన విషాద ఘటన పట్ల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాంచందర్ రావు మంగళవారం మధుకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా పోరాడిన ధైర్యవంతుడు మధుకర్ అని, కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యం, అక్రమ కేసులు, కాంగ్రెస్ నాయకుల వేధింపులు తట్టుకోలేక ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.బిజెపి కార్యకర్తలపై అణచివేత, భయపెట్టే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆ దౌర్జన్యాలే మధుకర్ మృతికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి కార్యకర్తలందరికీ పార్టీ అండగా ఉంటుందని.. ఏ ఇబ్బంది వచ్చినా పార్టీకి తెలియజేయాలని.. ఎవరూ ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడకూడదని రాంచందర్ రావు సూచించారు.మధుకర్ మృతికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని రామగుండం సీపీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. నేరస్తులను ఎంతటివారైనా గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాంచందర్ రావు వెంట బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి సుభాష్ ,భరత్ ఉన్నారు.

# నైరుతి రుతుపవనాల తిరోగమనం... ఐఎండీ అంచనాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలోని ఈశాన్య ప్రాంతం నుంచి నైరుతి రుతుపవనాలు మంగళవారం పూర్తిగా నిష్క్రమించినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అధికారులు ప్రకటించారు. సరిగ్గా గతేడాది (2024) కూడా ఇదే తేదీన, అంటే అక్టోబర్ 14నే, రుతుపవనాలు ఈ ప్రాంతం నుంచి వెనుదిరగడం ఒక ఆసక్తికరమైన అంశం. ఈ నిష్క్రమణతో ఈశాన్య రాష్ట్రాల్లో వర్షాకాలం ముగిసి, శీతాకాలానికి అధికారికంగా తెరలేచినట్లయింది.వాతావరణ శాఖ అధికారి ఒకరు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈశాన్యంలోని ఎనిమిది రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అసోం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపురల నుంచి రుతుపవనాలు పూర్తిగా వెనుదిరిగాయి. దీని ప్రభావంతో ఆయా ప్రాంతాల్లో వాయువ్య దిశ నుంచి పొడి గాలులు వీయడం ప్రారంభమైందని, రానున్న రోజుల్లో గాలిలో తేమ తగ్గి, ఆకాశం చాలావరకు నిర్మలంగా ఉంటుందని తెలిపారు. ఈ మార్పులతో పర్వత ప్రాంతాలు రానున్న వారాల్లో చల్లటి, పొడి వాతావరణానికి సిద్ధమవుతున్నాయి.ఈ ఏడాది దేశంలోకి మే 24న కేరళ ద్వారా ప్రవేశించిన నైరుతి, రెండు రోజుల తర్వాత మే 26న ఈశాన్య ప్రాంతంలోకి అడుగుపెట్టింది. గత ఏడాదుల మాదిరిగానే ఈసారి కూడా ఈశాన్యంలో రుతుపవనాలు సాధారణంగానే ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. అయితే, అసోం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ రాష్ట్రాల్లో మాత్రం రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. కేవలం ఈశాన్య రాష్ట్రాల నుంచే కాకుండా పశ్చిమ బెంగాల్‌తో సహా తూర్పు భారతదేశంలోని చాలా ప్రాంతాల నుంచి కూడా రుతుపవనాలు నిష్క్రమించాయని ఐఎండీ తెలిపింది. రానున్న కొద్ది రోజుల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణతో పాటు దేశంలోని మిగిలిన ప్రాంతాల నుంచి కూడా రుతుపవనాల నిష్క్రమణకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అధికారులు అంచనా వేశారు.

# త్వరలోనే ట్రంప్, కిమ్ భేటీ...!

- ట్రంప్-కిమ్ మధ్య మరో సమావేశానికి అవకాశం
- ఈ నెలాఖరులో ఏపీఈసీ సదస్సు వేళ భేటీకి ఆస్కారం
- వేదికగా కొరియా సరిహద్దులోని పాన్‌మున్‌జోమ్
- సంకేతాలిచ్చిన దక్షిణ కొరియా ఏకీకరణ మంత్రి
- షరతులతో చర్చలకు కిమ్ సిద్ధంగా ఉన్నారన్న మంత్రి
- అమెరికా సైనిక విన్యాసాలపై చర్చిస్తేనే సాధ్యమని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మధ్య మరోసారి కీలక సమావేశం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెలాఖరులో జరగనున్న ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార (ఏపీఈసీ) సదస్సు సందర్భంగా ఈ భేటీ జరగవచ్చని దక్షిణ కొరియా కీలక ప్రకటన చేసింది. ఇరు దేశాల సరిహద్దులోని పాన్‌మున్‌జోమ్ గ్రామం ఈ చారిత్రక సమావేశానికి వేదిక కావచ్చని అంచనా వేసింది.మంగళవారం పార్లమెంటులో జరిగిన ఆడిట్ సెషన్‌లో ఈ అంశంపై అధికార డెమోక్రటిక్ పార్టీ ఎంపీ యూన్ హు-దుక్ అడిగిన ప్రశ్నకు దక్షిణ కొరియా ఏకీకరణ మంత్రి చుంగ్ డాంగ్-యంగ్ సమాధానమిచ్చారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఇరు దేశాల నేతలు చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ట్రంప్‌తో తనకు 'మంచి జ్ఞాపకాలు' ఉన్నాయంటూ ఇటీవల కిమ్ చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తుచేశారు. దీనిబట్టి షరతులతో కూడిన చర్చలకు కిమ్ సుముఖంగా ఉన్నట్లు అర్థమవుతోందని వివరించారు.ఉత్తర కొరియాపై ఉన్న అణ్వాస్త్ర నిర్మూలన డిమాండ్‌ను అమెరికా పక్కన పెడితే చర్చలకు సిద్ధమని గత నెలలో కిమ్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, దక్షిణ కొరియాతో అమెరికా నిర్వహిస్తున్న సైనిక విన్యాసాలపై చర్చించేందుకు ట్రంప్ సుముఖత వ్యక్తం చేస్తే ఈ సమావేశం జరిగే ఆస్కారం ఉందని మంత్రి చుంగ్ అభిప్రాయపడ్డారు. "ఇక నిర్ణయం తీసుకోవాల్సింది ట్రంప్ మాత్రమే" అని ఆయన స్పష్టం చేశారు.ఈ నెలాఖరులో దక్షిణ కొరియాలోని గ్యాంగ్‌జూ నగరంలో ఏపీఈసీ సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ట్రంప్ దక్షిణ కొరియా రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ నేతల పర్యటన దృష్ట్యా ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ (పీఎస్ఎస్) ఇప్పటికే భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించింది. జాతీయ గూఢచార సంస్థ, పోలీసు, సైనిక విభాగాలతో కలిసి సమగ్ర భద్రతా చర్యలపై చర్చించినట్లు పీఎస్ఎస్ చీఫ్ హ్వాంగ్ ఇన్-క్వోన్ తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తర్వాత బీఆర్ఎస్ ఖాళీ.. దొంగ ఓట్లు అనేది ఫేక్ ప్రచారం : మంత్రులు వివేక్, పొన్నం




**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతోందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం (అక్టోబర్ 14) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగల్ రావు నగర్ డివిజన్?లో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు వివేక్ వెంకట స్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, అభ్యర్థి నవీన్ యాదవ్, పలు కార్పొరేషన్ల చైర్మన్లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి జూబ్లీహిల్స్?లో కాంగ్రెస్?ను గెలిపించుకోవాలని డిసైడ్ అయ్యారని అన్నారు. మనం ఇప్పటికే 5 శాతం మెజార్టీలో ఉన్నామని.. ఇంకా 15 శాతం ముందుకు వెళ్లాలన్నారు. ఉదయం 4 గంటలు, సాయంత్రం 4 గంటలు పర్ఫెక్ట్ పని చేస్తే జూబ్లీహిల్స్?లో మనం విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మనం అందరిని కలుపుకోని ముందుకు వెళ్లాలని.. చిన్న చిన్న సమస్యలకు బాధపడొద్దని సూచించారు. మేము ముగ్గురం ఇంచార్జ్ మంత్రులం ఉన్నాం.. ఇంకొందరు మంత్రులు కూడా వస్తారని చెప్పారు. గతంలో సారు కారు 16 అన్నారు.. కానీ ఏమైందో మీకందరికి తెలుసు.. ఇక జూబ్లీహిల్స్?లో కాంగ్రెస్ గెలిస్తే ఆ తర్వాత బీఆర్ఎస్ మొత్తమే కనిపించదని అన్నారు. రాష్ట్రంలో గతంలో రావణాసురిడి పాలన ఉండేదని.. ఇప్పుడు ప్రజా పాలన నడుస్తోందన్నారు. జూబ్లీహిల్స్?లో దొంగ ఓట్లు లేవని.. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఫైర్ అయ్యారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభ్యర్థి సునీత కృత్రిమ ఏడుపులు ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏడవాలని కేటీఆర్, హరీష్ సునీతను రెచ్చగొడుతున్నారని.. రాజకీయ వేదికలపై ఏడవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. సునీతపై మాకు సానుభూతి ఉంది కానీ కేటీఆర్, హరీష్ తమ రాజకీయాల కోసం ఆమెను ఇబ్బంది పెడుతున్నారని

విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలో దెబ్బ కొడితే బీఆర్ఎస్?కు గువ్వ గుయ్యుమన్నది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ అదే రిపీట్ అవుతుందని జోస్యం చెప్పారు. దొంగ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి అవసరం లేదని.. బీఆర్ఎస్ పార్టీనే తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అమెరికా టారిఫ్ లు భారత్ ను ఏమీ చేయలేవు: ఐఎంఎఫ్

**హైదరాబాద్ పెన్ పవర్:**అంతర్జాతీయంగా నెలకొన్న వాణిజ్య సవాళ్లను అధిగమిస్తూ భారత ఆర్థిక వ్యవస్థ బలంగా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మంగళవారం భారత్‌కు శుభవార్త చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారత జీడీపీ వృద్ధి అంచనాను 6.4 శాతం నుంచి 6.6 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. భారత ఎగుమతులపై అమెరికా భారీ సుంకాలను విధించినప్పటికీ, దేశీయంగా బలమైన పనితీరు కారణంగా ఈ అంచనాను సవరించినట్లు తన 'వరల్డ్ ఎకనమిక్ ఔట్‌లుక్' నివేదికలో స్పష్టం చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని, గత ఏడాది కాలంలో ఇదే అత్యధికమని ఐఎంఎఫ్ గుర్తు చేసింది. ముఖ్యంగా దేశంలో ప్రైవేటు వినియోగం బలంగా ఉండటమే ఈ వృద్ధికి ఊతమిచ్చిందని తెలిపింది. ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల ద్వారా వినియోగ వస్తువులపై పన్నులను తగ్గించడంతో దేశీయ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని, ఇది అమెరికా సుంకాల ప్రభావాన్ని అధిగమించడానికి సహాయపడుతుందని నివేదికలో పేర్కొంది. ఇటీవలే ప్రపంచ బ్యాంకు




సైతం భారత వృద్ధి అంచనాను 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఐఎంఎఫ్ కూడా అదే బాటలో పయనించడం భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతను సూచిస్తోంది. ఈ సందర్భంగా ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టలినా జార్జియేవా భారత్‌పై ప్రశంసలు కురిపించారు. మారుతున్న ప్రపంచ ఆర్థిక క్రమంలో చైనా వృద్ధి నెమ్మదిస్తుండగా, భారత్ ప్రపంచానికి కీలకమైన వృద్ధి ఇంజిన్‌గా అభివృద్ధి చెందుతోందని ఆమె కొనియాడారు. అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇంకా పూర్తిగా

గడ్డు పరిస్థితుల నుంచి బయటపడలేదని, రాబోయే రోజుల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. వర్ధమాన దేశాల వృద్ధి రేటు 2026 నాటికి 4 శాతానికి పరిమితం కావచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది.

## పార్టీ అసమ్మతినేతలకు జేసీ వార్నింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ అసమ్మతి నేతలకు పార్టీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో నిర్వహించిన సమావేశంలో, టీడీపీ నేతలు కాకర్ల రంగనాథ్, ఆయన సోదరులను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు జేసీ ప్రకటించారు. అయితే, తమను సస్పెండ్ చేసే అధికారం జేసీ ప్రభాకర్ రెడ్డికి లేదని కాకర్ల రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో టీడీపీలో అంతర్గత విభేదాలు మరింత తీవ్రతరం అయ్యాయి.

## కోలుకున్న కురపాం గిరిజన బాలికలు

**హైదరాబాద్ పెన్ పవర్::** కురుపాం గిరిజన బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురై విశాఖ కింగ్ జార్జ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న 65 మంది విద్యార్థినులలో 59 మంది పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యారని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. మంత్రి కేజీహెచ్ ను సందర్శించి చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన అధికారులు

**హైదరాబాద్ పెన్ పవర్:** బాపట్ల జిల్లా చీరాల మండలం,ఓడరేవు బీచ్ సముద్రంలో గల్లంతైన యువకుడి కుటుంబాన్ని జిల్లా అదికారులు పరామర్శించారు. షారోన్ అనే యువకుడి కుటుంబ సభ్యులను ఓదార్చిన అధికారులు వారికి ధైర్యం చెప్పారు. గత మూడు రోజులు గా రెవెన్యూ, పోలీస్,మత్స్య, అగ్నిమాపక అధికారులు, డ్రోన్స్ గజ ఈతగాళ్లు బోట్స్ సహాయం తో ముమ్మరంగా సముద్రం లో గాలింపులు జరుపుతున్నమని షారోన్ తల్లి గారిని మరియు బంధువులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు.

## మంత్రులు తుమ్మల, పొన్నం పై మండిపడ్డ శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లపై తీవ్ర విమర్శలు చేశారు. మాగంటి సునీతను అవమానించడం, ఆమె దుఃఖాన్ని డ్రామా అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కమ్మ సామాజిక వర్గం ఓటుతో గెలిచిన తుమ్మల, అదే వర్గానికి చెందిన నేత గోపినాథ్ సతీమణిని డ్రామా అనడం సిగ్గుచేటని మండిపడ్డారు. మాగంటి సునీతకు మనస్తాపం కలిగించిన మంత్రులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఇద్దరు కవల పిల్లలను చంపి, ఓ తల్లి ఆత్మహత్య

**హైదరాబాద్ పెన్ పవర్:**

హైదరాబాద్‌లోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఇద్దరు కవల పిల్లలను చంపి, ఓ తల్లి ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఏపీలోని ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన సాయిలక్ష్మీ (27)కి అనిల్ కుమార్‌తో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. పెళ్లి తర్వాత పద్మారావు నగర్ ఫేజ్ 1లో నివాసం ఉంటున్నారు. ఈ దంపతులకు రెండేళ్ల వయసు ఉన్న కవల పిల్లలు చేతన్ కార్తికేయ, లాస్యత వల్లి ఉన్నారు. అయితే వీరు తరచూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. చేతన్‌కు మాటలు రాకపోవడంతో కొంతకాలంగా స్పీచ్‌థెరపీ ఇప్పిస్తున్నారు. పిల్లల విషయంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మరోసారి గొడవ జరగడంతో మనస్తాపం చెందిన సాయిలక్ష్మీ బలవన్మరణానికి పాల్పడింది. తాను ఆత్మహత్య చేసుకోవడానికి ముందు ఇద్దరు పిల్లలను గొంతు నులిమి చంపేసింది. అనంతరం మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. కాగా, సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. భార్యాభర్తల మధ్య గొడవల నేపథ్యంలో అనిల్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## జిల్లా తాండూరు పర్యటించిన ఎంపి కొండా

**హైదరాబాద్ పెన్ పవర్::** సంగెంకలాన్ లో పర్యటించిన ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పైసలు సంపాదించేందుకు పేదల జీవితాలు నాశనం చేస్తారా.. సిగ్గుందా..? మీ.. ఫ్యాక్టరీ మూయిస్తా.. అంటూ చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఊగిపోయారు. గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో వరద పోటెత్తింది. వరద నీరు వల్ల పంటలు నాశనం అయ్యాయి. ఇండ్లలోకి వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గ్రామ సమీపంలోని చెట్టినాడు బ్రిడ్జివల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు రైల్వే ట్రాక్ పై ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాలను చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి చేరడంతో మంగళవారం ఆయన సంగెంకలాన్ గ్రామాన్ని సందర్శించారు. పార్టీ నాయకులతో కలిసి, గ్రామస్తులతో కలిసి రైల్వే ట్రాక్ వద్దకు చేరుకున్నారు. వరధ కష్టాలు, పాడైన పంటల వివరాలను తెలుసుకున్నారు. చెట్టినాడ్ కర్మాగారం ప్రతినిధులతో కలిసి జరిగిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్టరీ యజమానులు బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యం చేయడం వల్లనే వరద కష్టాలు ఎదురయ్యాయని అన్నారు. 18 పిల్లర్లకు 3 నిర్మించడంపై అగ్రహం వ్యక్తం చేశారు.

నష్టపోయిన గ్రామస్తులకు, రైతులకు పరిహారం ఫ్యాక్టరీ నుంచి ఇప్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో నో ఎక్స్ క్యూజీవ్ అంటూ ఫైర్ అయ్యారు. మీ ఫ్యాక్టరీ వల్ల నష్టం జరిగితే పరిహారం ఇవ్వరా అంటూ మండిపడ్డారు. సిమెంట్ అమ్ముకుని పైసల్ సంపాదిస్తారా.. పరిహారం అడిగితే పట్టించుకోరా అంటూ ఊగిపోయారు. ఫ్యాక్టరీ నుంచి నష్టపోయిన బాధితులకు పరిహారం ఇచ్చితీరాలన్నారు. వెంటనే ఫ్యాక్టరీ ఉన్నతాధికారులతో కూడా మాట్లాడారు. వారం రోజుల్లో బాధితులకు పరిహారం ఇవ్వకుండా ఫ్యాక్టరీని మూయించి వేస్తామని హెచ్చరించారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం గ్రామస్తులకు, రైతులకు మీకు న్యాయం చేసేలా చూస్తామని భరోసా అందించారు.

## మహిళ హత్యకేసులో నిందితుడు అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**కొల్చారంలో మహిళ హత్యాచారం కేసును పోలీసులు ఛేదించారు. మహిళను హత్య చేసింది పాత నెరస్తుడు ఫకీర్ నాయక్ గా తేల్చి పట్టుకున్నారు. ఈ నెల 10న ఓ కేసులో కోర్టుకు హాజరుకావడానికి వచ్చి మహిళపై అత్యాచారం చేసి హత్య చేసినట్లు నిర్ధారించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ నిందితుడు కూలికి వెళ్లే మహిళలనే టార్గెట్ గా చేసుకుని అత్యాచారాలు చేస్తున్నాడు. పని పేరుతో నమ్మించి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి బెదిరించి అత్యాచారం చేసి ఒంటిపై ఉన్న నగలను ఎత్తుకెళ్తున్నాడని అన్నారు. నిందితుడిపై ఇప్పటివరకు 7 కేసులు వున్నాయి. ఇప్పటివరకు రెండు హత్యలు ఇలానే చేసాడని అన్నారు. నిందితుడి స్వస్థలం నిజామాబాద్ జిల్లా కాగా గత కొన్నేళు గా సంగారెడ్డిలో వుంటున్నాడని అన్నారు. నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు వివరించారు.

### అనధికారిక నిర్మాణాలను అడ్డుకున్న ప్లానింగ్ సిబ్బంది

**హైదరాబాద్ పెన్ పవర్:** నగరపాలక సంస్థ పరిధిలోని మధురానగర్ లో అనధికారికంగా జరుగుతున్న అదనపు నిర్మాణాలను మంగళవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బంది అడ్డుకున్నారు. మధురా నగర్ 17 వ సచివాలయం పరిధిలో అనధికారిక నిర్మాణాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు పరశీలించామని డిసిపి ఖాన్ తెలిపారు. అక్కడ జరుగుతున్న అదనపు నిర్మాణలకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో సెంట్రింగ్ వర్క్ తొలగించి నిర్మాణాలను అడ్డుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మూర్తి, టిఫిఓ వంశీ, టిఫిబిఓ సంతోష్, ప్లానింగ్ సెక్రటరీ లు అక్బర్, మునీంద్ర, పాల్గొన్నారు.

# 82హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ సిద్ధాంతమా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** గురుకులాకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నీటి మూటలేనా..? అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. కమీషన్‌లు రావనే ఆయన గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా..? అని విమర్శించారు. హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ అనుసరిస్తున్న సిద్ధాంతమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.ఇంకా ఆయన ఏమన్నారంటే.. 'రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన ఉండదనడానికి గురుకులాలకు కేటాయించిన చాలీచాలని నిధులే ఉదాహరణ. రాష్ట్రంలోని 1024 గురుకులాలకు కేవలం రూ.60 కోట్లు కేటాయించి, గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటు. రూ.12 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆరున్నర లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డలు చదివే గురుకులాలకు కనీసం రూ.100 కోట్లు కేటాయించే మనసు లేదా..?' అని ప్రశ్నించారు.'కమీషన్లు రావనే గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా? మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సిబ్బంది వేతనాలు, మోటార్ల మరమ్మతులు, అత్యవసర పనులు ఎలా సాధ్యం? చిత్తశుద్ధిలేని సమీక్షలతో గురుకులాలకు ఏం ప్రయోజనం? ఒకవైపు సమస్యల వలయంలో గురుకులాలు కొట్టుమిట్టాడుతుంటే తూతూమంత్రంగా సమీక్ష నిర్వహించడం దుర్మార్గం. గురుకులాలకు నిత్యావసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు? పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు, స్టిచ్చింగ్ ఛార్జీలు ఎప్పుడిస్తారు? అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అద్దె బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు ఎప్పుడిస్తారు?' అని హరీశ్‌రావు నిలదీశారు.'మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సమస్యలకు పరిష్కారం ఎలా చూపుతారు? గణితం ఉపాధ్యాయులను నియమించాలని నిన్న మెదక్ జిల్లా చేగుంట గురుకులం విద్యార్థులు రోడ్డెక్కారు? పురుగులన్నం మాకొద్దు అంటూ నిత్యం ఏదో ఒక చోట విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు? గురుకులాల మీద ప్రభుత్వానికి పట్టింపు ఉంటే విద్యార్థులు ఎందుకు నిరసనలు తెలియజేస్తున్నారు? బడిబాట పట్టాల్సిన విద్యార్థులను, ఆందోళన బాట పట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డీ మీ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతిని దిగజార్చారు. విష వలయాలుగా మార్చారు. అపఖ్యాతిని మూటగట్టుకున్నారు' అని మండిపడ్డారు.'గ్రీన్ చానెల్లో గురుకులాలు, వసతి గృహాల బిల్లులు చెల్లిస్తామన్న మాటలు ఇంకెప్పుడు కార్యరూపం దాల్చుతాయి? ఫోటోలకు ఫోజులు ఇవ్వడం, ఏదో చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడంవల్ల గురుకులాల్లో సమస్యలు తీరవు. గురుకులాల కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, గురుకులాల అద్దె బకాయిలు, నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు, మెస్, కాస్మొటిక్, స్టిచ్చింగ్ ఛార్జీలు వెంటనే చెల్లించాలి. 22 నెలలుగా గురుకులాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై అవసరమైన నిధులు విడుదల చేయాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# బాణసంచా విక్రయదారులు తప్పకుండా సంబంధిత పోలీసు అధికారి అనుమతి తీసుకోవాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసిన, తయారుచేసిన, విక్రయాలు జరిపిన చట్టపరమైన చర్యలు తప్పవు.వనపర్తి అక్టోబర్-13ప్రజల భద్రత, క్షేమం దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావు గిరిధర్, అన్నారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ. దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయాల కోసం డివిజినల్ స్థాయి పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా నిల్వచేసిన, తయారుచేసిన, దుకాణాలను నెలకొల్పిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా విక్రయాలు జరిపినా, ప్రేలుడు పదార్థాల చట్టం -1884 మరియు రూల్స్-1933 సవరణ 2008 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దీపావళి పండుగ సందర్భంగా వనపర్తి జిల్లా పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా

టపాసుల విక్రయ దుకాణాలు రద్దీ ప్రదేశాలు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలు,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు లేదా పెట్రోల్ బంకులు సమీపంలో వివాదాస్పద స్థలాలలో ప్రజలు నివసించే ప్రాంతాలలో ఏర్పాటు చేయకుండ సంబంధిత అధికారులు తహసీల్దార్, ఫైర్ విభాగం మరియు పోలీసుశాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు బాణసంచ విక్రయాలను తగు జాగ్రత్తలు తీసుకొంటూ జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.

బాణసంచా దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి

టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందపర్చాలి.

ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించరాదు. జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు. జనవాసాలు లేని బహిరంగ ప్రదేశాలలో మాత్రమే టపాకాయల షాపుల ఏర్పాటు చేసుకోవాలి. దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, రెండు ఫైర్ఎక్స్ట్రిమిషన్‌లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలి. టపాసుల దుకాణానికి నిర్ధేశిత రుసుము చెల్లించి. విధ్యుత్, ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల %చీూజ% అనుమతి తప్పనిసరి. ఈ లైసెన్సులు 3 రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి. 200 లీటర్ల వాటర్ బ్యారల్. నాలుగు ఇసుక బకెట్లు, నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి.దుకాణంలో ల్యాంప్‌లు, పెట్రోమ్యాక్స్‌లు పాత కరెంట్ తీగలు ఉంచరాదు. జాయింట్ కేబుల్స్ వాడవద్దు. %ూ%. జనరేటర్ 15 నుంచి 20 మీటర్ల దూరంలో ఉండాలి. దుకాణంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారే పనిచేయాలి.

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నరాజనాల శ్రీహరి

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ ఏఐసీసీ ప్రతినిధి అవి జ్యోత్ పట్నాయ కు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజనాల శ్రీహరి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల రాజకీయ నేపథ్యంలోప్రజలకు పార్టీకి సంబంధాలతో సేవ కార్యక్రమంలో పాలుపంచుకొని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకు వెళ్తానని కోరానన్నారు. దీన్ని స్పందించిన ఏఐసిసి ప్రతినిధి సానుకూలంగా స్పందించినట్లుఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పూలపాకవరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ . రాజీవ్ యూత్ జిల్లా అధ్యక్షుడు సోలో విజయ్...తదితరులు పాల్గొన్నారు.

## సమతులాహారంతో సర్వరోగాలు భవిష్యత్తులో దరిచేరవు

**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులకు పోషకాలున్న సమతులాహారం అందిస్తే భవిష్యత్తులో రోగాలు దరిచేరవని, ఆరోగ్య సంరక్షణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాలభారతి అవగాహన కల్పించారు. పోషణ్ మాసోత్సవంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తపై మహిళలకు పరిపూర్ణ అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల కలిగే అనర్థాల గురించి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల

ఎత్తు, బరువు, చూసి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసుకుని, సప్లిమెంటరీ పోషకాహార కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్నారు. కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు జరిపి పోషకాల లోపాన్ని అధిగమించడానికి పిల్లలు,గర్భిణులు, బాలింతలు, కౌమార దశలోని బాలికలు తీసుకోవాల్సిన అంశాలు వివరించారు. అంగన్‌వాడి టీచర్ల వివిధ రకాల వంటకాలు తయారు చేసి ప్రదర్శించారు. అంగన్‌వాడీ కేంద్రాల వలన కలిగే లాభాలువివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు,మహిళలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారుల తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలు అన్ని రంగాల్లో రాణించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆడబిడ్డలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నమయ్య జిల్లా శ్రీ శ్రీ సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమావతి పేర్కొన్నారు మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగామహిళలు బాలికలు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టి లేదు.నేటి బాలికే...రేపటి తల్లి.ఆడబిడ్డల చదువు...ఆ ఇంటికి వెలుగు. అవుతుందని సూచించారుబాల్యవివాహాలు నిర్మూలిద్దాం..... ఆడబి డ్డలు అన్నిరంగాలలో రాణించేలా ప్రోత్సహిద్దాం. తెలియజేశారుబ్రూణ హత్యలు నియంత్రించి ఆడశిశు వులను రక్షించుకుందాం. వివరిం చారు ఉమెన్ డెవలప్ మెంట్ %ఐ% చైల్డ్ వెల్ఫర్డిపార్టుమెంట్,వైద్య ఆరోగ్య శాఖ,విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం బారి ర్యాలీ,మానవహారంసమాజంలో స్త్రీ,పురుషులు సమానమేనని,నేటి బాలికే రేపటి తల్లెనని పేర్కొన్నారు స్త్రీ సంక్షేమ శాఖప్రాజెక్ట్ డైరెక్టర్ అధికారిని హైమావతి.అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాలు మేరకు అంతర్జాతీయ బాలికల దినోత్సవం ను పురస్కరించుకొని ఉమెన్స్ చైల్డ్ వెల్ఫర్ సొసైటీ,వైద్యఆరోగ్య శాఖ,విద్యాశాఖ, గుడ్ నైబర్స్,ప్రజా చైతన్య సేవా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బారి ర్యాలీ,మానవహారం నిర్వహించి సమాజంలో స్త్రీల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆడబిడ్డల అభ్యున్నతి కోసం ఇంకో రూపకల్పనలు తీసుకువచ్చాయన్నారు.బాల్య వివాహాలు, బ్రూణ హత్యలు నివారించి ఆడబిడ్డల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలనికోరారు.

# జగిత్యాల ఎంఐఎం పార్టీ పట్టణ కమిటీ రద్దు



**జగిత్యాల,: పెన్ పవర్** పార్టీ హైకమాండ్ ఆదేశాలతో జగిత్యాల ఎంఐఎం పార్టీ పట్టణ కమిటీని రద్దు చేసినట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సోమవారం ప్రకటించారు. ఎంఐఎం పార్టీ అధినేత,హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలతో కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎంఐఎం పార్టీ ఇన్చార్జ్ యాసర్ అర్సత్ సూచనల మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ జగిత్యాలలో పర్యటించారు. జగిత్యాల పట్టణంలోనిరాయల్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ జగిత్యాల జిల్లా సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకొని, ఎంఐఎం పార్టీ అధిష్టానానికి ఫోన్ద్వారా సమాచారాన్ని చేరవేశారు. పార్టీ హైకమాండ్ ఆదేశాలతో ఎంఐఎం పార్టీ జగిత్యాల పట్టణ కమిటీని రద్దు చేసినట్లు గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడించారు. పార్టీని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తే సహించేది లేదని,పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంతటి వారైనా పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేయాలి తప్ప, పార్టీ పదవిని అడ్డుపెట్టుకొని, దిగజారుడు రాజకీయాలకుపాల్పడితే, ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే ఊరుకునేది లేదన్నారు. పార్టీ కంటే వ్యక్తులు గొప్పవాళ్లు కాదని, పార్టీ అధినేత నిర్ణయమే శిరోధార్యం అని, పార్టీయే సుప్రీం అని గులాం అహ్మద్ తేల్చి చెప్పారు. పార్టీనియమ నిబంధనలకు కట్టుబడి పని చేసే వారికి అధిష్టానం దృష్టిలో, ప్రజల దృష్టిలో మంచి సుస్థిర స్థానం ఉంటుందన్నారు. పార్టీని అస్థిరపరిచి ప్రజల్లో చులకన అయ్యే వ్యక్తులకు ఎంఐఎం పార్టీలో ఎప్పుడు స్థానంఉండబోదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎంఐఎం పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు జగిత్యాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతుందన్నారు. సభ్యత్వ నమోదులో ఎన్నికైన వార్డు కమిటీల అధ్యక్షులద్వారా నూతన పట్టణ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ వంటి రాజకీయ పార్టీలతో ఎంఐఎం పార్టీ పొత్తు ఉండబోదని ఇదివరకే తమ అధినేత ప్రకటన చేశారని,జగిత్యాల పట్టణంలోని 20వార్డుల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, మున్సిపల్ ఎన్నికల్లో 20వార్డుల్లో పోటీ చేస్తామని, కనీసం 15 గెల్చుకొని, జగిత్యాల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం పార్టీ జెండాఎగురవేస్తామన్నారు. ఎంఐఎం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని, క్రమశిక్షణను ఉల్లంఘించవద్దని పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం మాజీ ఎంఐఎం కౌన్సిలర్ రజియుద్దిన్, యూత్ నాయకుడు సుమేర్, కోరుట్ల అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మెట్పల్లి అధ్యక్షుడు మహమ్మద్అఖిల్, జగిత్యాల నాయకులు హాఫిజ్ అసద్, ఆమెర్, ఇలియాజ్, నౌమాన్, రెహాన్, వాజిద్, ఫయాజ్ అలీ, ఇక్రామ్, తౌసిఫ్, ఆయన్, సోహైల్, కోరుట్ల నాయకులు వాజిద్, రహీమ్, హాఫీజ్ ఖురేషి, మెట్ పల్లి నాయకులు

ఖాన్, ఘనీ రహ్మాన్, హుస్సేన్, అసిఫ్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో ఓట్ చోరీ కలకలం

**హైదరాబాద్ పెన్ పవర్:**దరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఫేక్ ఓట్ల కలకలంపై అధికారులు విచారణ జరిపారు. యూసుఫ్ గూడలోని ఒకే ఇంట్లో 43 ఓట్లు ఉన్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దీంతో యూసుఫ్ గూడ డివిజన్ 246

బూత్ ఓటర్ జాబితాపై గందరగోళంపై అధికారులు విచారణ జరిపారు. సంస్కృతి అవెన్యూకి వచ్చిన విచారణ జరిపిన ఎన్నికల అధికారులు అపార్ట్ మెంట్ కు ఒకే ఇంటి నెంబర్ ఉండటంతో అందరికీ సేమ్ డోర్ నెంబర్వచ్చిందని తెలిపారు.5 అంతస్తుల్లో అపార్ట్ మెంట్ ఉండగా అందులో 15 ఫ్లాట్స్ లో నివాసం ఉంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఓటర్ లిస్టులోనూ ఇవే పేర్లు ఉన్నాయి. ఎవరైనా చనిపోతే మాత్రమే ఓట్లను తొలగించేఅవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉపఎన్నికల సమయంలో ఓటర్ లిస్టులో భారీ మార్పులకు అవకాశం తక్కువ అని అధికారులు స్పష్టం చేశారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు తొలి రోజు 10 నామినేషన్ల

దాఖలయ్యాయి. 10మంది అభ్యర్థుల 11 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఉపఎన్నికకు స్వతంత్ర అభ్యర్థి సిలివేరు శ్రీకాంత్ తొలి నామినేషన్ దాఖలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. 14న ఫలితాలు వెల్లడి కాబోతున్నాయి. ఒక అభ్యర్థి రెండు సెట్ల నామినేషన్లు వేశారు. దీంతో 11 నామినేషన్ పత్రాలు వచ్చాయి. దీనికి సంబంధించిన సమాచారం రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు.19, 20వ తేదీలలో సెలవులు ఉంటాయని అప్పుడు నామినేషన్లు స్వీకరించము అని చెప్పారు.21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 22న స్క్రూటినీ ఉంటుందన్నారు. బోగస్ ఓట్ల అంశంపైనా రిటర్నింగ్ అధికారి స్పందించారు. దీనికి సంబంధించి ఎంక్వైరీ అధికారిగా యూసుఫ్ గూడ డిప్యూటీ కమిషనర్ ను పెట్టామన్నారు. ఆయన పూర్తి సమాచారాన్ని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారికి

అందజేస్తారు. ఇప్పుడున్న ప్రాథమిక సమాచారం మేరకు ఇవి గతం నుంచే ఉన్న ఓట్లు, ఇప్పుడు ఉప ఎన్నిక సందర్భంగా నమోదైన ఓట్లు కావు అనేది రిటర్నింగ్ ఆఫీసర్ చెబుతున్నారు. మొదటి రోజు నామినేషన్ల

**ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చాలా సాఫీగా సాగింది.**

భారీగా దొంగ ఓట్లు

దాదాపు 20వేల దొంగ ఓట్లు ఉన్నట్లు తమకు అనుమానం ఉందన్నారు. దొంగ ఓట్లతో గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందన్నారు. అధికార ఎమ్మెల్యేలు స్వయంగా వరల్డ్ బ్యాంక్ కి అర్జీలు పెట్టుకుంటున్నారని విమర్శించారు.దొంగ ఓట్లపై ఫిర్యాదు చేసిన కేటీఆర్.. ఎన్నికల సంఘానికి మూడు విజ్ఞప్తులు ఇచ్చారు. ఓట్ల చోరీపై వెంటనే పూర్తి స్థాయి విచారణ జరగాలని, క్షేత్రస్థాయిలో కుమ్మక్కైన అధికారులపై చర్యలుతీసుకోవాలని, నామినేషన్ ప్రక్రియ ముగిసేలోపు విచారణ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "రాహుల్ గాంధీ అక్కడ ఓట్ల చోరీ అని గగ్గోలు పెడుతున్నారు. తెలంగాణలో మాత్రం వారే దొంగ ఓట్లతో గెలిచేందుకుప్రయత్నాలు చేస్తున్నారు. దొంగ ఓట్లపై ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. విచారణ కోరాం.కాంగ్రెస్ పార్టీ 20 వేల వరకు దొంగ ఓట్ల కోసం ప్రణాళికలు రచించింది. నియోజకవర్గంలో ఒక ఇంట్లో 250 ఓట్లు, మరో ఇంట్లో 180, ఇంకొక ఇంట్లో 80, మరొక ఇంట్లో 90 ఓట్లు ఉన్నాయి. ఒక ఇంట్లో 24 ఓట్లు ఉన్నాయి. తనిఖీకి వెళ్లినప్పుడు వారంతా ఎవరో తనకు తెలియదని ఇంటి యజమాని చెప్పారు. అక్కడికి వెళ్లి

చూస్తే అవన్నీ దొంగ ఓట్లు అని తేలింది" అని కేటీఆర్ అన్నారు.